## క్లుప్తంగా

### ప్రజాహితమే జగనన్న లక్ష్యం



ఇంటింటి ప్రచారం చేస్తున్న శ్రీనివాసులురెడ్డి

చిట్వేలి : ప్రజాహితమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకొని వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తుమ్మకొండ, హరిజనవాడల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి శ్రీనివాసులు రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్లపాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధితో చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎల్వీ మోహన్ రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, మోహన్ నాయుడు, ఎంపీపీ చంద్ర, పోతయ్య, రెడ్డయ్య, సుబ్రమణ్యం, కో–ఆప్షన్ సభ్యులు అన్సర్ బాషా, భాస్కర్ రెడ్డి, నవీన్, శివారెడ్డి, సుబ్బరాయుడు, పద్మాకర్, వెంకటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

### మాట తప్పని వైఎస్ జగన్‌ను గెలిపించుకుందాం



ఇంటింటి ప్రచారంలో సాయిభరత్‌రెడ్డి, నేతలు

ఒంటిమిట్ట : ఇచ్చిన హామీలను అమలు చేసి మాట తప్పని నేతగా పేరు తెచ్చుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి తనయుడు ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం ఆయన కొత్తమాధవరం, కొండమాచుపల్లి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులైన ఆకేపాటి అమరనాథరెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు అండగా నిలవాలని కోరారు. వైఎస్ జగన్ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలియజేశారు. ఒంటరిగా వైఎస్ జగన్‌ను ఎదుర్కోలేక కూటమి కట్టిన ప్రతిపక్షాలకు ప్రజలు బుద్ధిచెప్పాలన్నారు. ప్రచారంలో ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఇరగంరెడ్డి శ్రీకర్‌రెడ్డి, సన్నీ, మాజీ సర్పంచ్ కన్నా రామసుబ్బారెడ్డి, మేకపాటి నందకిషోర్‌రెడ్డి, సర్పంచ్‌లు మేరువ నాగమురళీ, కూండ్ల ఓబుల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శివ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం కృషి చేస్తా



ఆకేపాటి, మేడాలను కలిసి మద్దతు తెలుపుతున్న జనసేన మాజీ రాష్ట్ర కార్యదర్శి ముఖరం

వీరబల్లి(రాజంపేట) : వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం తన వంతుగా కృషి చేస్తానని జనసేన మాజీ రాష్ట్ర కార్యదర్శి, రాజంపేట పార్లమెంట్ మాజీ ఇంచార్జి సయ్యద్ ముకరం అన్నారు. బుధవారం వీరబల్లిలో రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్‌రెడ్డితో కలిసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి చేస్తున్న ఇంటింటి ప్రచారంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా నవరత్నాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేస్తారన్నారు. ముస్లింలకు సంక్షేమం అందాలంటే ఏపీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలన్నారు. జగన్‌కు ముస్లిం అండదండలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ముస్లింలకు అండగా నిలిచే ఏకైక సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు జాహిద్‌అలీ, రాజంపేట పట్టణ మైనార్టీ అధ్యక్షులు మసూద్‌అలీఖాన్, బ్రహ్మణపల్లె సర్పంచి మౌలాలి, మైనార్టీ నాయకులు అక్తర్, సయ్యద్ సలీం, మస్తాన్, ఖాదర్, హుసేన్‌బాషా, షాకీర్, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

### అభ్యర్థులు ఎన్నికల నియామవళిని పాటించాలి

రాజంపేట : ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఎన్నికల నియామవళిని పాటించాలని రాజంపేట రిటర్నింగ్ ఆఫీసర్ టి.మోహనరావు అన్నారు. బుధవారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో వివిధ పార్టీ అభ్యర్థులు, వారి ప్రతిపాదిత వ్యక్తులతో ఎన్నికల నిబంధనలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ అభ్యర్థులు పాటించాల్సిన నియామవళి నిబంధనలపై అవగాహన కల్పించామన్నారు. పోలింగ్ రోజున అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు, జనరల్ ఏజెంట్లు పాటించాల్సిన నిబంధనలు గురించి తెలిపామన్నారు. ఈవీఎంల గురించి అభ్యర్థులు, ప్రతిపాదిత వ్యక్తులు తెలుసుకోవాలన్నారు. ఈవీఎంల రాండమైజేషన్ గురించి క్లుప్తంగా తెలియజేశామన్నారు. 13వ తేదీన అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థులు పాటించాల్సిన విధానాలను పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ఏఆర్‌ఓ అన్నపూర్ణ, వైఎస్సార్‌సీపీ నేతలు జి.వెంకటసుబ్బారెడ్డి, ఆర్.పెంచలయ్య, సీపీఐ నేత మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట.. అభివృద్ధి బావుటా

- మారిన పట్టణ, పల్లెల రూపురేఖలు
- రూ.21కోట్ల కార్పొరేట్ ఆస్పత్రి తరహాలో పెద్దాసుపత్రి
- రూ.2కోట్లతో తాళ్లపాకలో ధ్యానమందిర పునఃనిర్మాణం
- రాజంపేటలో అన్నమాచార్య యూనివర్సిటీ ఏర్పాటు



అన్నమాచార్య యూనవర్సిటీ

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

రాజంపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధిలో రాజంపేట రయ్.. రయ్ అని పరుగులు తీసింది. మండలంలోని పల్లెల రూపురేఖలు మారిపోయాయి. పల్లెచెంతకే సర్కారీ సేవలందించేలా రూరల్, అర్బన్ హెల్త్ సెంటర్లతో ఖరీదైన వైద్యం వచ్చింది. దీంతో రాజంపేటలో అభివృద్ధిలో రారాజుగా నిలిచింది.

### రూ.21కోట్లతో ప్రాంతీయ వైద్యశాల..

రాజంపేట కేంద్రంగా రూ. 21కోట్ల ప్రాంతీయ వైద్యశాల నిర్మితమైంది. వంద పడకల సామర్థ్యం. పెద్దాసుపత్రిలో నాలుగు బ్లాక్‌లో వివిధ రకాల ప్రత్యేక వైద్యసేవలు అందించేందుకు వీలుగా అధునాతనమైన రీతిలో నిర్మాణాలు జరిగాయి. ఆసుపత్రి ఆవరణం అంతటా పరిశుభ్రం, ఆహ్లాదకర వాతవరణం ఉట్టిపడేలా వైద్యశాల రూపుదిద్దుకుంటోంది. ప్రాంతీయ వైద్యశాలలో నూతనంగా మూడు ఆపరేషన్ల థియేటర్లు నిర్మితం చేశారు. అందులో అవసరమైన అధునాతనమైన సామగ్రి, పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. హార్ట్ అటాక్ వస్తే స్టెమీ, కిడ్నీ డయాలసిస్ సెంటర్ అందుబాటులోకి వచ్చింది. ఆయుర్వేదం, సీ మాంక్ సెంటర్, యునాని వైద్యసేవలు లభించనున్నాయి.

### 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం

దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 108 అన్నమయ్య అడుగుల విగ్రహం ప్రారంభోత్సవంలో ఇచ్చిన హామీలను నేటి ప్రభుత్వంలో ఒకొక్కటిగా అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అన్నమయ్య థీం పార్కులో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం చేపట్టాలన్నది ఒక హామీ. అయితే టీడీపీ, కాంగ్రెస్ పాలనలో పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పాలకవర్గం హయాంలో రూ.కోటికి పైగా వ్యయంతో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. త్వరలో దక్షిణ భారత యాత్రీకులతోపాటు పర్యాటకులకు తిరుమలకు చేరుకోక ముందే అన్నమయ్య జన్మస్థలిలో శ్రీవారి ఆలయం అందుబాటులోకి రానున్నది.

### తాళ్లపాక ధ్యానమందిరానికి రూ.2కోట్లు

పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలి అయిన తాళ్లపాకలో అన్నమాచార్య ధ్యానమందిరానికి రూ.2కోట్లను తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు కేటాయించింది. చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఇటీవల జరిగిన పాలక మండలి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో తాళ్లపాకకు మహర్దశ కలిగింది.

### నాడు - నేడులో విద్యాలయాలకు నూతనశోభ

మండలంలో ఆకేపాడు, మన్నూరు, పెద్దకారంపల్లె, బోయనపల్లె, తాళ్లపాక తదితర హైస్కూలు, ప్రాథమిక విద్యాలయాలకు నాడు - నేడుతో నూతనశోభను సంతరించుకుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకొచ్చే క్రమంలో ఏర్పాటు చేయబడిన మన బడి నాడు - నేడు కార్యక్రమంతో పల్లె నుంచి మండల కేంద్రం వరకు సర్కారీ బడుల స్వరూపాలు మారిపోయాయి. పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రతి వస్తువు నాణ్యతతో కూడకున్నదిగా కనిపిస్తున్నాయి. విద్యార్థులకు డెస్కులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించారు. కార్పొరేట్ భవనాల తరహాలో భవనాలు నిర్మితమయ్యాయి. ప్రతి పాఠశాలలో పరిశుద్ధమైన తాగునీటిని అందిస్తున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని పౌష్టికాహారం అందిస్తున్నారు. వీటన్నిటికీ తోడు డిజిటల్ విద్యను అందిస్తున్నారు. మండలంలో 13 హైస్కూలు, 108 ప్రాథమిక పాఠశాలలు, యూపీ 8 స్కూల్స్ ఉన్నాయి. విడతలవారీగా దాదాపు రూ.70కోట్లకు పైగా నాడు - నేడు పనులతో విద్యాలయాలను తీర్చిదిద్దారు.

### బోయనపల్లెలో అన్నమాచార్య విశ్వవిద్యాలయం

రాజంపేట మండలం న్యూ బోయనపల్లెలో అన్నమాచార్య విశ్వవిద్యాలయం (ఏయూ) ఏర్పాటైంది. రాష్ట్ర ప్రభుత్వం అన్నమాచార్య యూనవర్సిటీ మంజూరు చేసింది. దాదాపు 52 ఎకరాలలో రాజంపేటలో అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఏర్పాటు కావడంతో జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### • డా.వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్



ఉద్యానవన పంటలకు రాజంపేట ప్రసిద్ధి కావడంతో ప్రభుత్వం ఈ ప్రాంత రైతులకు మేలు చేకూరేలా పలు నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగమే వ్యవసాయశాఖ డా.వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల నాణ్యతా పరీక్షలు చేసి రైతులకు మేలు రకమైన వాటిని అందించేందుకు ఈ ల్యాబ్ దోహదపడుతోంది.

### • సచివాలయాలు, ఆర్‌బీకేలు



మండల పరిధిలోని ప్రతి గ్రామంలో సచివాలయాలు నిర్మించారు. అలాగే రైతులకు ఆర్‌బీకేలు అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రతి గ్రామంలో రైతులకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా దోహదపడుతున్నాయి. ఆర్‌బీకేలు పంటసాగు హక్కు పత్రం, ఎరువులు, పంటల నమోదు, వైఎస్సార్ భరోసా నమోదు తదితర తదితర సేవలను ఆర్‌బీకేల ద్వారా రైతులకు మేలు చేకూరేలా ఆర్‌బీకే సిబ్బంది పనిచేస్తున్నారు. ఆర్‌బీకేలను శాశ్వితంగా నిర్మాణాలు చేపట్టారు. 19 సచివాలయాలకుగాను రూ.7 కోట్ల వ్యయం చేశారు. 19 ఆర్‌బీకేలకు రూ.3 కోట్ల వ్యయం చేశారు.



అధునాతన భవనాలతో ప్రాంతీయ వైద్యశాల



రూపురేఖలు మారిన మన్నూరు జెడ్పీహెచ్ఎస్



మదనగోపాలపురం రైతు భరోసా కేంద్రం



టీటీడీ నిర్మించిన శ్రీవారి ఆలయం



అన్నమాచార్య ధ్యాన మందిరం

## ఘనంగా మే డే కార్యక్రమాలు

ఓబులవారిపల్లె : అమెరికాలోని చికాగో అమరవీరుల జ్ఞాపకార్థం మే 1న మే డే (కార్మిక దినోత్సవం)ను అందరూ నిర్వహించుకుంటున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మే డే సందర్భంగా మండల వ్యాప్తంగా ఏపీఎండీసీలో కార్మిక సంఘాల నాయకులు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ జెండా ఎగురవేసి వందనం చేశారు. అన్ని కార్మిక సంఘాలు మే డే సందర్భంగా జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, త్రివేణి ఎర్త్ మూవర్స్ కంపెనీ సంఘాలు, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**టూ వీలర్ మెకానిక్‌ల ర్యాలీ**

రాజంపేట రూరల్ : కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజంపేట టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీని నిర్వహించారు. ముందుగా పట్టణంలోని బీఎస్ హాల్ సమీపంలోని వినాయకస్వామి ఆలయం ఎదురుగానున్న టూ వీలర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద టూ వీలర్ మెకానిక్‌లతో కలిసి యూనియన్ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కార్యాలయం వద్ద నుంచి ఆర్‌డీఓ కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేసుకున్నారు. ర్యాలీలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కె.సుభాన్, అధ్యక్షులు కె.రామ్మోహన్, కోశాధికారి ఎస్.అబ్దుల్‌గపూర్, కార్యదర్శి ఎ.హరినాథ్, ఎస్.రఫీ, నెల్లూరు బాషా, జిలానీ, సుబ్బరాజు, నజీర్, అలీబాషా, పుల్లంపేట అజీద్‌వలీ, అమీర్‌తోపాటు వివిధ మండలాలకు చెందిన మెకానిక్‌లు పాల్గొన్నారు.

**సిద్దవటంలో..**

సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం ఎగువపేటలోని ప్రధాన బస్టాప్ వద్ద బుధవారం సీఐటీయూ జెండాను ఎగురవేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించామని సీఐటీయూ మండల ఉపాధ్యక్షులు పి.సురేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు మేడే రోజును పండుగలా జరుపుకుంటున్నారన్నారు. కార్మికులందరూ ఏకమై మన హక్కులను కాపాడుకోవాలన్నారు.

## సంక్షేమం అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరుతున్న ఎమ్మెల్యే కొరముట్ల, సాయికిషోర్ రెడ్డిలు



అమ్మా ఫ్యాన్‌గుర్తుకి ఓటువేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

ఓబులవారిపల్లె : రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కోరారు. బుధవారం బాలిరెడ్డిపల్లె, బాలాజీనగర్, శివాజీ నగర్ గ్రామాలలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పొరపాటున అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ నిలిపివేస్తారని, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. చంద్రబాబునాయుడు 2014 ఎన్నికల్లో అనేక హామీలతో ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించి అధికారంలోకి రాగానే నేను చెప్పలేదని మాట తప్పి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా మళ్లీ మోసం చేసేందుకు సూపర్ సిక్స్ అంటూ కొత్త నాటకాలు ఆడుతున్నాడని తెలియజేశారు. అధికారం కోసం చంద్రబాబునాయుడు ఎన్ని అబద్ధాలు చెప్పడానికి అయినా ఎవరి కాలు పట్టుకునే దానికైన సిద్ధంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల సుఖవేణి, ఎంపీటీసీ కె.చంద్రారెడ్డి, కె.రామచంద్రారెడ్డి, విజయానంద రెడ్డి, మహేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గురు ప్రసాద్, సరిత, స్థానిక నాయకులు సీడీ నాగేంద్ర, తల్లెం భరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ వెంకటసుబ్బయ్య, సర్పంచ్‌లు ఎన్‌పీ జయపాల్ రెడ్డి, పోలి పాపిరెడ్డి, జరుగు నారాయణ రెడ్డి, మల్లెం ఈశ్వరయ్య, సి.దుర్గారెడ్డి, షేక్ మౌలానా, ముక్కా శ్రీకాంత్‌రెడ్డి, కొమ్మూరు శంకర్ రెడ్డి, టంగుటూరి సుధాకర్ రెడ్డి, డి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం**

రైల్వేకోడూరు : పేదలకు సంక్షేమ పథకాలు నిరంతరం అందాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందామని రైల్వేకోడూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు కోరారు. బుధవారం మండలంలోని ఎస్.ఉప్పరపల్లెలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని సత్తెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, సుధాకర్ యాదవ్, సర్పంచ్ ఆనాల కవిత, చెంగల్‌రెడ్డి, వెంకటరెడ్డి, సుధాకర్‌రాజు, సురేంద్ర రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### టీడీపీ మ్యానిఫెస్టో అబద్ధాల పుట్ట



నాయకులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

పెనగలూరు (ఓబులవారిపల్లె) : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం ఓబిలి పంచాయతీలోని ఓబిలి, జడావారిపల్లి, అత్తిగారిపల్లి, ఓదేటివారిపల్లి, కుడప అరుంధతివాడ గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికీ నేరుగా బ్యాంకు ద్వారా సంక్షేమ పథకాలను అందించిందని వారన్నారు. ముఖ్యంగా ప్రతిపక్ష నేత చంద్రబాబు మాటలు నమ్మితే మోసపోతారన్నారు. ఏదో మ్యానిఫెస్టో విడుదల చేసి ప్రజలను ప్రలోభపెట్టి ఓట్లు దండుకోవాలనే ఉద్దేశంతోనే అమలుకు నోచుకోని మ్యానిఫెస్టోను ప్రజల ముందు ఉంచారన్నారు. కార్యక్రమంలో ఓబిలి సర్పంచ్ చాంద్ బాషా, ఎంపీటీసీ షాబుద్దీన్, మండల కో–ఆప్షన్ మెంబర్ లాడెన్, నవాబ్, మాజీ సర్పంచ్ పులి నారాయణ, నల్ల శ్రీనివాసులు, రామసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు టి.ధనుంజయ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సూరే సుధాకర్ రెడ్డి, గణపతి రంగారెడ్డి, ఈశ్వరయ్య, జెడ్పీటీసీ సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి, ఆంజనేయులురెడ్డి, శివయ్య నాయుడు, ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చలివేంద్రం ఏర్పాటు

రాజంపేట రూరల్ : పట్టణంలో అమ్మవారిశాల సమీపంలో ఉండే శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని సంస్థ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ కె.రఘునాథరాజు, సంస్థ చైర్మన్ తుంగా రమణారెడ్డి, అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, ప్రతినిధులు వేణుగోపాల్‌నాయుడు, యూపీ రాయుడు, వై నందకిషోర్‌గౌడ్, పీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### సీఎం జగన్‌తోనే యువతకు ఉద్యోగ అవకాశాలు



ప్రచారంలో పాల్గొన్న పోలా సాయివైభవ్‌రెడ్డి

రాజంపేట టౌన్ : జగన్ మళ్లీ సీఎం అయితేనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మున్సిపల్ చైర్మన్ తనయుడు, వైఎస్సార్ సీపీ యూత్ విభాగం నాయకుడు పోలా సాయివైభవ్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మానగర్‌లో బుధవారం పోలా సాయివైభవ్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఆకేపాటి అమర్‌నాథరెడ్డిని, ఎంపీగా పెదిరెడ్డి మిథున్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## జగనన్న సీఎం కావాలంటూ ఆలయంలో పూజలు



ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ బాబుల్ రెడ్డి, కొల్లం గంగిరెడ్డిలు

పుల్లంపేట : మరలా జగనన్న ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ లీడర్ ముద్దా రామసుబ్బారెడ్డిలు బుధవారం కనకదుర్గమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం రామసముద్రం పంచాయతీలోని కాపుపల్లి, కోరేరుపల్లి, యు.అగ్రహారం, భాషావాండ్లపల్లి, బాలావాండ్లపల్లెలలో ఎంపీటీసీ స్వామి, దుగ్గి సురేష్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మరొక్కసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. అలాగే పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ ప్రజలను అభ్యర్థించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముస్తాక్, జెడ్పీటీసీ రామనాథం, వైస్ ఎంపీపీ జయశంకర్ నాయుడు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రంగారెడ్డి, కార్తిక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, చెంగల్ రెడ్డి, సుమంత్ రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ చొక్కారావు రెడ్డి, కిట్టయ్య, పుల్లంపేట సర్పంచ్ ఆకేపాడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ పార్థసారథి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మండగలం శ్రీనివాసులు, మూగా వెంకటరెడ్డి, మూరి శంకర్ రెడ్డి, సామా రాంబాబు, బికె మణి, సర్పంచ్‌లు సిద్ధు, మణి, గంగయ్య, మహేంద్ర, నరసయ్య, ఉప సర్పంచ్ వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు.

## గ్లాసు గుర్తుకు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టే!



ఫ్యాన్ గుర్తుకు ఓటును అభ్యర్థిస్తున్న నేతలు

ఓబులవారిపల్లె : గ్లాసు గుర్తుకు ఓటేస్తే బీజేపీకీ వేసినట్లేనని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం, సంజీవపురం, తురకపల్లి, కొర్లకుంట గ్రామాలలో సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి సాయికిషోర్ రెడ్డి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డిని ఒంటరిగా ఎదుర్కోలేక చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీ ముగ్గురు ఏకమయ్యారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే కొరముట్లను, ఎంపీ మిథున్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు రెండు ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అక్కిరెడ్డి మధురెడ్డి, ఎం.వెంకటసుబ్బారెడ్డి, బి.శ్రీకాంత్ రెడ్డి, ముక్కా వెంకట్‌రెడ్డి, వి.చెంగల్ రెడ్డి, ఎంఎస్ఆర్, సుబ్రమణ్యం రెడ్డి, పసుపులేటి సుబ్బరాయుడు, సుంకేసుల రఫీ, ఎంపీటీసీ వత్తలూరు రోహిణి కుమార్ రెడ్డి, పైడి గిరి నాయుడు, ఉప సర్పంచ్ కొలూరు మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకులు మస్తాన్, సయ్యద్ ఖాదర్ బాషా, అస్లామ్, సాహెబ్, షేక్ ఖాదర్ బాషా, ఎస్.బాసు సాహెబ్, షేక్ సత్తార్, మాజీ సర్పంచ్ రమేష్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో ఆకేపాటి సతీమణి



ఫ్యాన్ గుర్తుకు ఓటును అభ్యర్థిస్తున్న ఆకేపాటి జ్యోతి

రాజంపేట : నా భర్తను గెలిపించాలని రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ రెడ్డి సతీమణి జ్యోతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం పట్టణంలోని సాయినగర్‌తోపాటు పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాలకు మేలు చేకూరే విధంగా పాలన చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. నా భర్త ఆకేపాటి అమరనాథరెడ్డి లోకల్ అని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని ఓటర్లకు విన్నవించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టిన ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## సుండుపల్లెలో ముమ్మరంగా ప్రచారం

రాజంపేట : మండల కేంద్రంలోని సుండుపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం వైఎస్సార్‌సీపీ నేతలు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అజంతమ్మ, మండల కన్వీనరు రామస్వామిరెడ్డి, జేసీఎస్ కన్వీనరు రెహమాన్‌ఖాన్, పార్టీ సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి మధుసూదన్‌రెడ్డి, భానుప్రకాశ్ రెడ్డి, జెడ్పీటీసీ ఇస్మాయిల్, ముస్లిం నేతలు హకీం బాషా, రహీంబాషా, కలీంబాషా, సర్పంచులు ఆకుల శ్రీనివాసులు, రామాజయచంద్ర, ఎస్టీ నేత చంద్రనాయక్‌తోపాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

## రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర


ప్రత్యేక అలంకరణలో రేణుకా ఎల్లమ్మ తల్లి

చిన్నమండెం : మండలంలోని చాకిబండ గ్రామంలో వెలసిన రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని పలు రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అదే విధంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి


పీలేరులో కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు, పోలీస్ అధికారులు

పీలేరురూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎస్ఐ నరసింహుడు అన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలదాలు, పోలీస్ సిబ్బందిచే బుధవారం కవాతు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు తమవంతు సహకారం అందించాలని కోరారు.

## భాషా నైపుణ్యాలే ఉపాధికి సోపానాలు


మంచి చేతి వ్రాతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు రెడ్డెన్న

రాయచోటి అర్బన్ : భాషా నైపుణ్యాలే.. ఉపాధికి సోపానాలు అని జెవీవీ నేత, రెడ్డెన్న అన్నారు. జెవీవీ ఆధ్వర్యంలో పట్టణంలో కొనసాగుతున్న వేసవి వినోదం కార్యక్రమంలో భాగంగా తెలుగుభాష వర్ణమాల, వ్యాకరణాలపై పిల్లలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామయ్య, రాజశేఖర్, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతంగా సాగుతున్న మహాభారతయజ్ఞం


మహాభారత యజ్ఞాన్ని ఆలపిస్తున్న దృశ్యం

చిన్నమండెం : మండలంలోని కేశాపురం రెడ్డివారిపల్లె గ్రామంలో మహాభారత యజ్ఞం అద్భుతంగా కొనసాగుతోంది. ప్రముఖ భాగవతారిణి స్వర్ణలతచే బుధవారం పద్మవ్యూహం, శ్రీకృష్ణ రాయబారం(యుద్ధం) కళ్లకు కట్టినట్లు ఆలపించారు. వైఎస్ఆర్‌సీపీ నాయకుడు నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రధాన ఘట్టమైన దుర్యోధన వధ, అన్న ప్రసాదము, అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలు నేడు జరగనున్నాయి.

## సంక్షేమ పాలనను మళ్లీ తెచ్చుకుందాం


దేవపట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ

సంబేపల్లె : సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ అన్నారు. మండల పరిధిలోని దేవపట్ల పంచాయతీ, ఆవులవాండ్లపల్లె, ఎస్టీ కాలనీ, రోడ్డువారిపల్లెలలో మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మల్లికార్జున రెడ్డిలతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే సంక్షేమ సారథి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, ఆనంద్ రెడ్డి, యువరాజు నాయుడు పాల్గొన్నారు.

## జగనన్నను ఢీకొనే శక్తి ఎవ్వరికీ లేదు

రాయచోటి అర్బన్ : రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలను రాజకీయంగా ఢీకొనే శక్తి ఏ రాజకీయ పార్టీకి లేదని వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేత మన్సూర్ అలీఖాన్ అన్నారు. విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# వాల్మీకిపురం.. అభివృద్ధి పథం

పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలంలో గత ఐదేళ్లలో అభివృద్ధి పరుగులు తీసింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పనితీరుతో గ్రామాల ముఖ చిత్రాలు మారాయి. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల ముంగిట నిలపడంలో ప్రభుత్వం విజయం సాధించింది.



నూతనంగా నిర్మించిన ప్రభుత్వాసుపత్రి భవనం

- సచివాలయ వ్యవస్థతో గ్రామస్థాయిలో సేవలు
- నాడు నేడుతో పాఠశాలల అభివృద్ధి
- దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్లు పూర్తి
- రూ.7 కోట్లతో 50 పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణం

వాల్మీకిపురం : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నూతనంగా రూపుదిద్దుకున్న గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామీణ ప్రాంతాల ప్రజల వద్దకే పరిపాలన వచ్చింది. మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 45వేల మంది ఉన్నారు. మండలం మొత్తం మీద 14 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఒకటి, రెండు చోట్ల తప్ప మిగిలిన అన్ని చోట్ల నూతన భవనాల్లోనే సుమారుగా 242 రకాల ప్రభుత్వ సేవలందిస్తున్నారు. ఒక్కో సచివాలయ నిర్మాణానికి రూ.40 లక్షల చొప్పున రూ.5.35 కోట్లు వెచ్చించారు.

### రైతు నేస్తం.. ఆర్బీకే కేంద్రం

వ్యవసాయం దండగ అన్న గత ప్రభుత్వ సారథుల మాటలకు భిన్నంగా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని పండగలా మార్చింది. అందు కోసం రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారకాలు, వ్యవసాయ పనులకు సంబంధించి ట్రాక్టర్లు, పంట నూర్పిడి పరికరాలు, తదితర వాటిని ప్రభుత్వం రాయితీ ధరకు అందిస్తూ రైతుల పెట్టుబడి భారాన్ని తగ్గిస్తుంది. మండల వ్యాప్తంగా రూ.2.39 కోట్ల వ్యయంతో 12 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఐదేళ్లలో రైతులకు రూ.20.10 కోట్లు మేర రైతు భరోసా ద్వారా లబ్ధి చేకూరింది.

### రూ.7 కోట్లతో నూతన ఆసుపత్రి

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు రూ.7 కోట్లతో 50 పడకల నూతన ప్రభుత్వాసుపత్రిని నిర్మించారు. అలాగే ప్రతి గ్రామ సచివాలయానికి అనుసంధానంగా గ్రామీణుల వైద్యం కోసం 11 విలేజ్ క్లినిక్‌లు కట్టించారు. ఇందు కోసం రూ.2.22 కోట్లతో నిర్మించి, సుశిక్షితులైన సిబ్బందిని ఏర్పాటు చేసి సేవలను అందిస్తున్నారు.

### దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్లకు మహర్దశ

ఏళ్ల తరబడి గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేక మట్టి రోడ్లపై ప్రయాణం ఇబ్బందికరంగా ఉండేది. ఈ ప్రభుత్వం ఏకంగా తారు రోడ్డు సౌకర్యం కల్పించారు. మండలంలోని చిన్ననారాయణపల్లి, పుల్లేటిచెరువుపల్లి, కుందేళ్లవారిపల్లికి రూ.3.70 కోట్లతో నూతన రోడ్ల నిర్మాణం చేపట్టింది. దీంతో గ్రామీణ రోడ్ల రూపురేఖలు మారాయి. ప్రయాణం సుఖవంతంగా మారింది.

### ప్రభుత్వ పాఠశాలలకు నూతన రూపు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యావిధానంలో ఓ విప్లవాత్మక మార్పు తీసుకొచ్చి, నాడు - నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చింది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేశారు. డిజిటల్ విద్యను చేరువ చేసి, స్మార్ట్ టీవీల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్‌పి) ద్వారా విద్య బోధించారు. బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మండలంలో 43 పాఠశాలలకు నాడు - నేడు వర్తింపజేసి రూ.10.46 కోట్లతో అభివృద్ధి చేశారు.

### సొంతింటి కల సాకారం

దశాబ్దాలుగా ఇళ్లు లేని నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఎలాంటి సిఫారసు లేకుండా అర్హతే ప్రామాణికంగా లబ్దిదారులను గుర్తించి నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇంటి స్థలంతో పాటు పక్కా గృహాలు మంజూరు చేసింది. మండల వ్యాప్తంగా 1871 మందికి ఇంటి స్థలాలు మంజూరు చేసి రూ.24.22 కోట్లతో ఇండ్ల నిర్మాణం చేపట్టారు. ఇప్పటికే చాలా వరకు ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యాయి.

### గడప గడపకూ మన ప్రభుత్వం వినతులకు రూ.2.60 కోట్లు

మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన వినతులను ప్రభుత్వం పరిష్కరించింది. రూ.2.60 కోట్ల మేరకు అభివృద్ధి నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామాల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువలు, పైప్‌లైన్ల నిర్మాణాలు, తదితర పనులు జరిగాయి. తద్వారా గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూరాయి.

పీలేరు నియోజకవర్గంలోని 2019 నుంచి 2023 చివరి వరకూ వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు

| పథకం | లబ్ధి రూ.కోట్లలో |
|---|---|
| అమ్మ ఒడి | 19.78 |
| డ్వాక్రా మహిళలకు లబ్ధి | 17.60 |
| రైతు భరోసా | 20.10 |
| వైఎస్సార్ చేయూత | 13.11 |
| కాపు నేస్తం | 8.62 |
| అభివృద్ధి పనులు | 2.60 |
| పింఛన్లు(నెలకు) | 2.61 |
| జగనన్న ఇండ్లు | 24.22 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 9.67 |
| వివిధ పథకాల ద్వారా అభివృద్ధి | 3.09 |

### వివిధ పథకాల ద్వారా 231.08 కోట్ల లబ్ధి

మండలంలోని డ్వాక్రా మహిళలకు, వివిధ వర్గాల ప్రజలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రూ.231.08 కోట్ల మేర లబ్ధి చేకూరింది. ఇందులో అమ్మ ఒడి రూ.19.78 కోట్లు, డ్వాక్రా మహిళలకు రూ.17.6 కోట్లు, వైఎస్సార్ చేయూత రూ.13.11 కోట్లు, కాపు నేస్తం రూ.8.62 కోట్లు, నేతన్న నేస్తం రూ.9.67 కోట్ల మేర లబ్ధి చేకూరింది. మండలంలోని 39,780 మందికి గత ఐదేళ్లలో రూ.156.60కోట్ల మేర లబ్ధి చేకూరింది. వీటితో పాటు వివిధ పథకాల ద్వారా రూ.3.09 కోట్లతో మండల అభివృద్ధి జరిగింది.


వాల్మీకిపురంలో నిర్మించిన ఆర్బీకే


శాఖంవారిపల్లి ప్రభుత్వ పాఠశాల


మంచూరులో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్


పుల్లేటిచెరువుపల్లికి నూతనంగా వేసిన రోడ్డు

## వలంటీర్ల రాజీనామా..


ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందిస్తున్న బోరెడ్డిగారిపల్లె పంచాయితీకి చెందిన వలంటీర్లు

గాలివీడు : మండలంలోని పూలకుంట గ్రామ సచివాలయం పరిధిలోని బోరెడ్డిగారిపల్లె వలంటీర్లు వ్యక్తిగత కారణాలతో బుధవారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ శ్రీనివాసులుకు అందజేశారు. ఆరీఫ్, అస్లాం, జగదీష్, అహమ్మద్‌బాష, ధర్మ, సుమియా, ఆయిషాఖానం, చిన్నబాబాజీ, వెంకటాద్రిలు అందించిన రాజీనామా ఆమోదించినట్లు ఎంపీడీఓ తెలియజేశారు.


ఎంపీడీవో నిర్మలా కుమారికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న గున్నికుంట్ల వలంటీర్లు

సంబేపల్లె : మండలంలోని గున్నికుట్ల సచివాలయం పరిధిలోని తొమ్మిది మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నిర్మలాకుమారికి తమ రాజీనామా పత్రాలు అందజేశారు. వాటిని ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఎంపిడీఓ తెలిపారు.

## రైతులకు సేవలందించడమే లక్ష్యం


కేవీకేలో నర్సరీ పరిశీలిస్తున్న కోదండరామిరెడ్డి

కలికిరి : క్షేత్ర స్థాయిలో రైతులకు కేవీకే సేవలు అందినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు కోదండరామిరెడ్డి అన్నారు. కలికిరి కేవీకే కార్యాలయం, ప్రదర్శన క్షేత్రాలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాండురంగ, డా సి.రమణ పాల్గొన్నారు.

# కలసికట్టుగా పని చేయండి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించడానికి కలసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని ముడుపులవేముల, కావలిపల్లె, బోడుమల్లువారిపల్లె, వేపులబైలు నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడానికి కృషి చేశామన్నారు. ప్రజలకు లబ్ధి చేకూరితే వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేయాలని ధైర్యంగా కోరవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి శ్రీనాథరెడ్డి, దండు జగన్‌మోహన్‌రెడ్డి, నాగిరెడ్డి, రాజేష్, సూర్యనారాయణరెడ్డి, లోకనాథరెడ్డి, రవీంద్రారెడ్డి, జ్ఞానశేఖర్‌రెడ్డి, చెంగల్‌రాయుడు, అమరనాథనాయుడు, భాస్కర్‌రెడ్డి, హరి, వెంకటరమణారెడ్డి, వి.పి. రమేష్‌రెడ్డి, నాగభూషణరెడ్డి, యర్రమరెడ్డి, సూరి, నర్సప్పనాయుడు, రామిరెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

### పేదల పక్షపాతి సీఎం జగన్

వాల్మీకిపురం : గత ఐదేళ్ల కాలంలో సీఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందించి పేదల పక్షపాతిగా నిలిచారని సర్పంచ్ గంగులమ్మ, ఉప సర్పంచ్ బిడ్డల కేశవ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఫింగాణి ఫ్యాక్టరీ, ఐఏవై కాలనీలో బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌బాషా, ఖాదరి, గణేష్, సుధాకర్, కుమార్, శీన, శివ, రమణారెడ్డి, రమేష్, శ్రీనివాసులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానం

రామాపురం : జగనన్నను తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసుకుందామని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం పేర్కొన్నారు. మండలంలోని నీలకంఠ్రావుపేటలో మండల, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాయచోటిలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని, కరోనాఆ పరిస్థితులలో ప్రజలకు తోడుగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డిలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాఫర్, జమీల్, అయూబ్‌ఖాన్, ఇలియాస్, ఇంతియాజ్, సీఎస్ రషీద్, సిరాజుద్దీన్, రామ్మోహన్‌రెడ్డి, సహదేవరెడ్డి, గణేష్, మండల మైనార్టీ లీడర్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.


నీలకంఠ్రావుపేట ప్రచారంలో మండల డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం

## మీ వెంటే మేమంతా


ఎంపీ మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డిలకు ఘన స్వాగతం

వీరబల్లె(రాయచోటి టౌన్): మీ వెంటే మేమంతా నడుస్తామంటూ వంగిమళ్ల గ్రామ ప్రజలు రాజంపేట వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డిలకు బ్రహ్మరథం పట్టారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా దిగువరాజుపల్లె, కల్లెవాండ్లపల్లె, బలిజపల్లె, తదితర గ్రామాలకు వచ్చిన ఎంపీ, ఆకేపాటి అమర్నాథరెడ్డిలకు ఆయా గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. వీరబల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు గాలివీటి విజయ భాస్కర్‌రెడ్డి, గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, గాలివీటి మదన్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జనం పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగులమ్మ, నాగలయ్య, సరస్వతమ్మ, వీఆర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కుళాయిరెడ్డి, రవి, జనార్ధన్‌రెడ్డి, జయారెడ్డి, వంగిమళ్ల బాబురెడ్డి, నారాయణ రెడ్డి, శివరాం, జీసీఎస్ ముకుందపురం నరేష్(స్వామి), తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్పోకన్ ఇంగ్లిష్ తరగతులు ప్రారంభం

మదనపల్లె సిటీ: వేసవి సెలవులకు పురస్కరించుకుని ఏబీవీపీ, ఏపీయూఎస్ ఆధ్వర్యంలో స్థానిక వికాస్ జూనియర్ కాలేజీలో బుధవారం ఉచిత స్పోకన్ ఇంగ్లిష్ శితరగతులు ప్రారంభించారు.

# కార్మికుల్లో కొత్త స్ఫూర్తి నింపాలి

రాయచోటి టౌన్ : కార్మికుల్లో మేడే దినోత్సవ కొత్త స్ఫూర్తి నింపాలని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. మేడే సందర్భంగా బుధవారం(మేడే) విలేకరులతో ఆయన మాట్లాడుతూ శ్రమ దోడిపిని అరికట్టేందుకు ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని సూచించారు. ఉత్పత్తి, సేవా రంగాల బలోపేతం చేసే దిశగా అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం అందరి మన్నలు పొందుతోందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా కార్మికులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

**దేశాన్ని కాపాడుకుందాం**

రాయచోటి అర్బన్ : భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న బీజేపీ నుంచి దేశాన్ని కాపడుకుందామని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మేడే ఉత్సవాల్లో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన సీపీఎం జెండా ఎగురవేశారు. అనంతరం పురవీధులలో ర్యాలీన నిర్వహించారు. అంతకు ముందు సీపీఐ అనుబంధ సంస్థ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సీపీఐ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.రామాంజులు, చెన్నయ్య, రాంబాబు, బంగారుపాప, ఖాజాబీ, విజయమ్మ, నాగమణి, సుమలత, జాబీర్, డిసి.వెంకటయ్య పాల్గొన్నారు.

**మేడే వేడుకలు**

లక్కిరెడ్డిపల్లి : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా లక్కిరెడ్డిపల్లి పట్టణంలోని సివిల్ సప్‌లై గోడౌన్ వద్ద హమాలీ కార్మికులతో కలిసి అన్నమయ్య జిల్లా ఎఐటీయూసి వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దగాళ్ల శ్రీనివాసులు ఎర్ర జెండాను ఎగురవేశారు. అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి హక్కులను కాలరాస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ ఫరీద్, షఫీ, దర్బార్, ముబారక్, వెంకటేష్, ఆరీఫ్, కిషాద్ పాల్గొన్నారు.



రాయచోటిలో సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

**కార్మికుల దినోత్సవం**

పీలేరురూరల్ : స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించి, అనంతరం ఎల్‌బీఎస్ రోడ్డు గుండా నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్టీయూ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి.ఎల్.వెంకటేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, యశోద, రత్నమ్మ, సరస్వతి, నూర్జహాన్, శ్రీనివాసులు, పరదేశిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

రాయచోటి అర్బన్ : రాష్ట్రంలో సంక్షేమపాలన వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సతీమణి శివలలిత పేర్కొన్నారు. పట్టణంలోని బోస్ నగర్, ఎస్‌యన్ కాలనీల పరిధిలోని 22, 23వ వార్డుల లో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాష, జానం రాధ, జానం రవీంద్రయాదవ్, విజయమ్మల ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాయచోటి పట్టణాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేయడంతోపాటు అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన శ్రీకాంత్‌రెడ్డి ఏర్పాటు చేయించారన్నారు. అభివృద్ధి పనులు ముందుకు సాగాలంటే ప్రజలంతా మరోమారు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో జ్యోత్స్న, గువ్వల లక్ష్మీదేవి, రౌనక్‌హుస్సేన్, గౌస్‌ఖాన్, అల్తాఫ్, జబీన్, రియాజ్ అహ్మద్, ఇర్ఫాన్, తబ్రేజ్‌ఖాన్, ఆనంద్‌రెడ్డి, ఈశ్వర ప్రసాద్, గువ్వల బుజ్జిబాబు, తదితరులు పాల్గొన్నారు.


బోస్ నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి గడకోట శివలలిత

# జగనన్న ప్రభుత్వంలో అందరికీ న్యాయం

లక్కిరెడ్డిపల్లి : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని, జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి న్యాయం జరిగిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి, సుదీప్‌కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మద్దిరేవుల, సోమలవాండ్లపల్లె, జీఎంఆర్ కాలనీ, మార్లవాండ్లపల్లి, అప్పలరాజుపల్లె, ఈడిగపల్లె, తదితర గ్రామాల్లో బుధవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్థులు గజమాలలతో సత్కరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి రాయచోటి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డిని, రాజంపేట ఎంపీ, అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిథున్రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమాపతిరెడ్డి,నరసింహారెడ్డి, చంద్రమ్మ, వెంకటనారాయణరెడ్డి, సంజీవరెడ్డి, రాజబాబు, సుబ్బరాజు, నాగేంద్ర సయ్యద్ అమీర్, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్‌రెడ్డి, రెడ్డయ్య, నరసింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, సిద్దక నాగిరెడ్డి, శ్రీనివాసులు, శివారెడ్డి, దేరింటి చిన్నప్ప, వేమిరెడ్డి రాజారెడ్డి, అంబాబత్తిన రమేష్, దుర్గయ్య సిద్ధపు రామచంద్రారెడ్డి, బి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారంలో ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, సుదీప్‌కుమార్‌రెడ్డి,మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

**బూటకపు హామీలివ్వడం బాబు నైజం**

రాయచోటి : బూటకలు హామీలు ఇవ్వడం, వాటిని గాలికి వదిలేయడం చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాయచోటిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కూటమి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోకు విశ్వసనీయత లేదని ఆరోపించారు. రాష్ట ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మ్యానిఫెస్టో ప్రకటించారన్నారు. టీడీపీ మ్యానిఫెస్టోను నమ్మి డ్వాక్రా మహిళలు మోసపోవద్దన్నారు. సర్పంచ్ పాలకవర్గం ఉన్నా జన్మభూమి కమిటీలతో పథకాలను ఓకే చేయించి ఆ వ్యవస్థను నాశనం చేసింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. బాబు వస్తేనే జాబు అని 2014 ఎన్నికలలో ఊదరగొట్టిన చంద్రబాబు తరువాత రాష్ట్రంలో ఉద్యోగం ఇవ్వలేదు, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని రమేష్ రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

కలికిరి : మండల పరిధిలో మొబైల్ నెట్‌వర్క్ లేని కుగ్రామాలలో బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను ఏపీ సర్కిల్ సీజీఎం ఎం.శేషాచలం బుధవారం ప్రారంభించారు. మండలంలోని పాళెం సమీపంలో సీఆర్‌పీఎఫ్ కేంద్రం, మద్దెలచెరువుపాళెం సమీపంలో రెండు చోట్ల స్వదేశీ సాంకేతిక పరి/జ్ఞానంతో రూపొందిన 4జీ టవర్లను స్థానిక సీఆర్‌పీఎఫ్ కేంద్రంలో సీజీఎంతో పాటు సీఆర్‌పీఎఫ్ డీఐజీ అనుపమ్ శర్మ ప్రారంభించారు. ఎంసీ పాళెం టవర్ పరిధిలో మొర్రంకిందపల్లి, నాయనచెరువుపల్లి, అలకంవారి ఇండ్లు, మద్దెలచెరువుపాళెం తదితర గ్రామాలలకు, సీఆర్‌పీఎఫ్ కేంద్రం లోని టవర్ పరిధిలో పత్తేగడ గ్రామంలోని పాళెంకురవపల్లి, కొండకాయలవారిపల్లి, మర్రికుంటపల్లి పంచాయతీలోని పలు గ్రామాలకు 4జీ సేవలు అందుబాటులోకి వచ్చాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ జీఎం శ్రీనివాసరావ్, పీజీఎం అమరేంద్ర, నీరజ్ కుమార్ పాండే, వెంకటచలపతి, జయశంకర్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.


4జీ సేవలను ప్రారంభిస్తున్న సీఆర్‌పీఎఫ్ డీఐజీ అనుపమ్ శర్మ, బీఎస్ఎన్ఎల్ సీజీఎం శేషాచలం